# శ్రీగౌరు - నాట్ల పాట

గట్టూ మాకులు గట్టి గడలూ బొందిచ్చి
గట్టు రాయని ఇంట్లో పుట్టె గౌరమ్మ
గట్టూ మాకులు గట్టి గడలూ బొందిచ్చి
గట్టు రాయని ఇంట్లో పుట్టె గౌరమ్మ!!

పుట్టుటే గౌరమ్మ ఏమేమి గోరు
కుట్టూ వయ్యారి రవికె, కుంకుమాకాయ
జాలవయ్యారి రవికె, జామాలపేరు
వంకా చక్కటికుడుక వజ్రాలపేరు!!

నీచేతి కంకణము ఏదే శ్రీగౌరు
ఆడబోయిన కాడ ఏడబోయినదో
నీచేతి కంకణము ఏదే శ్రీగౌరు
ఆడబోయిన కాడ ఏడబోయినదో!!

**Keywords: nATlu, nATla pATalu, vyavasAya pATalu, jAnapada sAhityam, jAnapada pATalu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com